Australian Government
Department of Social Services

# వరకట్న వేధింపులు

## వరకట్నానికి సంబంధించిన హింస లేదా వేధింపు అనేది, గృహ మరియు కుటుంబహింస యొక్క ఒక రూపము.

వరకట్న సంప్రదాయాలు విభిన్న దేశాలు మరియు సంస్కృతుల్లో వేర్వేరుగా ఉంటాయి.

వివాహమైనప్పుడు ఒక మహిళ యొక్క కుటుంబం ద్వారా ఆమె భర్తకు సాధారణంగా బదిలీ చేసే డబ్బు, ఆస్తి లేదా బహుమతులను 'వరకట్నం' అంటారు. వరకట్నాన్ని ఈ రూపంలోనే ఉపయోగించడం దురుపయోగము కాదు.

వివాహానికి ముందు, వివాహ సమయంలో మరియు తరువాత ఏ సమయంలోనైనా వరకట్నం ఇవ్వడం లేదా పొందడానికి సంబంధించి నిర్బంధించడం, హింస లేదా వేధింపులు వంటి ఏవైనా చర్యలు దురుపయోగము కిందకు వస్తాయి. వరకట్నం చెల్లించలేదని మరియు మహిళ మరియు ఆమె ఉమ్మడి కుటుంబం నుంచి తదుపరి డబ్బు లేదా బహుమతులు వంటివాటిని బలవంతంగా డిమాండ్ చేయడం వరకట్న సంబంధిత వేధింపుల కిందకు వస్తాయి.

గృహ మరియు కుటుంబ హింస ఆస్ట్రేలియాలో చట్టవ్యతిరేకమైన నేరాలు. ఈ నేరాలు చేసిన వ్యక్తి పురుషుడైనా లేదా స్త్రీ అయినా, జైలుకు పంపవచ్చు.

మీరు లేదా మీకు తెలిసిన వారు ఎవరైనా ప్రమాదంలో ఉన్నట్లయితే **000**కు *కాల్ చేయండి.*

ఆస్ట్రేలియాలో పోలీసులు సురక్షితం మరియు వారిని విశ్వసించవచ్చు.

ఉచిత, గోప్యమైన కౌన్సిలింగ్ మరియు సమాచారం కొరకు 1800RESPECTకు **1800 737 732** *ద్వారా కాల్ చేయండి.*

ఒకవేళ మీకు ఉచిత దుబాషీ( తర్జుమా చేసే వ్యక్తి) కాల్ అవసరం అయితే **131 450** *కు కాల్ చేయండి.*

## ఆస్ట్రేలియా ప్రభుత్వం (Australian Government) ఎటువంటి పరిస్థితుల్లోనూ వరకట్నానికి సంబంధించిన హింస లేదా వేధింపులను సహించదు.

ఆస్ట్రేలియన్ ప్రభుత్వం (Australian Government) వరకట్న సంబంధిత హింస మరియు వేధింపులతో సహా కుటుంబ హింసను తీవ్రంగా పరిగణిస్తుంది. తమ మతం, సాంస్కృతిక పద్ధతులు మరియు నమ్మకాలతో సంబంధం లేకుండా ఆస్ట్రేలియన్‌లు అందరూ హింస, భయం లేదా నిర్బంధం లేకుండా జీవించే హక్కు ఉంటుంది.

భయం కలిగించడం లేదా వారి భద్రతకు ముప్పుతేవడం ద్వారా భాగస్వామి లేదా వారి కుటుంబాన్ని నియంత్రించాలనే లక్ష్యంతో ప్రదర్శించే ప్రవర్తన లేదా బెదిరింపులు వరకట్న సంబంధిత గృహ మరియు కుటుంబ హింస కిందకు వస్తాయి.

## మీరు వీసాపై ఉన్నప్పటికీ సాయాన్ని పొందవచ్చు.

భాగస్వామి, కుటుంబసభ్యులు లేదా కమ్యూనిటీలోని ఇతర వ్యక్తులు మీ వీసా స్థితిపై మిమ్మల్ని బెదిరించకూడదు.

మీరు తాత్కాలిక కుటుంబ భాగస్వామి వీసా(సబ్ క్లాస్ 309 లేదా 820)ను లేదా సంభావ్య వివాహ వీసా(సబ్ క్లాస్ 300) కలిగి ఉండి, మీ సంబంధం ముగిసినట్లయితే, మీ శాశ్వత భాగస్వామి వీసా(సబ్ క్లాస్ 100 లేదా 801) దరఖాస్తు ద్వారా కొనసాగేందుకు మిమ్మల్ని అనుమతించే నిబంధనలు ఆస్ట్రేలియన్ ఇమిగ్రేషన్ చట్టాల్లో ఉన్నాయి.

## ఎవరినైనా వివాహం చేసుకోమని బలవంతం చేయడానికి వరకట్నాన్ని ఉపయోగించలేరు.

వారి పూర్తి మరియు స్వేచ్ఛా సమ్మతి లేకుండా, ఒక వ్యక్తిని వివాహం చేసుకొమ్మని బలవంతం చేసేందుకు వరకట్నం ఉపయోగించినట్లయితే, అది బలవంతపు వివాహం కావచ్చు.

ఆస్ట్రేలియాలో, ప్రతి ఒక్కరికి ఎవరిని, మరియు ఎప్పుడు వివాహం చేసుకోవాలనే విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. వివాహం చేసుకునేవిధంగా ఎవరినైనా ఒత్తిడి చేయడం, బెదిరించడం లేదా ఏమార్చడం ఆస్ట్రేలియన్ చట్టాలకు వ్యతిరేకం. బలవంతపు వివాహాన్ని ప్రోత్సహించడం లేదా చేయడానికి సాయం చేయడం, మీరు బాధితులు కానట్లయితే బలవంతపు వివాహ వేడుకల్లో భాగం కావడం కూడా చట్టవ్యతిరేకం. ఇది చట్టపరమైన, సంస్కృతి మరియు మతపరమైన వివాహాలకు కూడా వర్తిస్తుంది.

## సాయం అందించడానికి ఆస్ట్రేలియాలో సాంస్కృతికపరంగా సున్నితమైన సేవలున్నాయి.

**1800RESPECT** ఆస్ట్రేలియా జాతీయ లైంగిక దాడి, కుటుంబ మరియు గృహ హింస కౌన్సిలింగ్ సర్వీస్ (Australia's national sexual assault, family and domestic violence counselling service).ఇది ఉచిత, గోప్యమైన టెలిఫోన్ మరియు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ మరియు సమాచారాన్ని అందిస్తుంది. కౌన్సిలర్‌లు మీరు చెప్పేది వింటారు, ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు మరియు మీ స్థానిక ప్రాంతంలో ఉండే ఇతర మద్దతు సేవలకు మిమ్మల్ని రెఫర్ చేస్తారు.

**1800 737 732** కు కాల్ చేయండి లేదా **1800RESPECT** వెబ్‌సైట్ **www.1800RESPECT.org.au**కు వెళ్లండి.

మై బ్లూ స్కై(**My Blue Sky**) అనేది బలవంతపు వివాహాలను నిరోధించడానికి, సమాచారం, రెఫరల్స్ మరియు ఉచిత న్యాయసలహా అందించేందుకు అంకితమైన ఆస్ట్రేలియా జాతీయ వెబ్‌సైట్ మరియు హెల్ప్‌లైన్. **(02) 9514 8115**కు కాల్ చేయండి, లేదా **0481 070 844**కు విషయం వ్రాయండి, **help@mybluesky.org.au**కు ఇమెయిల్ పంపండి, లేదా **మై బ్లూ స్కై**(**My Blue Sky**) వెబ్‌సైట్ **www.mybluesky.org.au**కు వెళ్లండి.

కుటుంబ హింస మరియు వీసాలు, బలవంతపు వివాహం మరియు అక్రమ రవాణాపై తదుపరి సమాచారం కొరకు **డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ అఫైర్స్** (**Department of Home Affairs**) వెబ్‌సైట్**www.homeaffairs.gov.au** వద్ద "బలవంతపు వివాహాలు" కొరకు వెతకండి.

## మీకు దుబాషీ కావాలా?

ఉచితంగా అనువాదం మరియు దుబాషీ సేవలు-టిఐఎస్ (**Translating and Interpreting Service—TIS**) పొందడం కొరకు **131 450** కు కాల్ చేయండి. ఇతర సర్వీసులతో కమ్యూనికేట్ చేయడానికి టిఐఎస్ (TIS) మీకు సాయపడగలదు. టిఐఎస్ (TIS) కౌన్సిలింగ్ అందించదు. అన్ని కాల్స్ ఉచితం మరియు గోప్యమైనవి.